జర్నలిస్టుల పట్ల కేంద్రం మొండి వైఖరి విడనాడాలి

మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 23) మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తున్నదని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు అనుబంధం) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్ట్ షాహిద్ భగత్ సింగ్, శివరాం రాజ గురు, సుఖదేవ్ థాపర్ లు అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతి ని పురస్కరించుకొని చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన, నిరసన కార్యక్రమాల డిమాండ్స్ డే పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో డి.మధుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు, పేద ప్రజల పట్ల అనేక కథనాలు రాసి సమస్యలను పరిష్కరించడంలో సాయం అందిస్తున్న జర్నలిస్టులు నిత్యం సమస్యల సుడిగుండంలో కాలిపోతున్నారని వాపోయారు. బ్రిటీష్ పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించాలనే తపన, కసితో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి, బ్రిటీష్ అధికారులను ఎదిరించి పార్లమెంటులోనే బాంబులు వేసి, ప్రాణాలను బలిపెట్టి అసువులు బాసి అమరత్వం పొందిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవు లు స్వేచ్ఛ కోసం చేసిన త్యాగం నేటికీ ఏనాటికి మరువరానిదని కొనియాడారు. స్వాతంత్రం పొంది స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా జర్నలిస్టులు సంక్షేమం, హక్కుల విషయంలో కేంద్రంతో కొట్లాడాల్సి రావడం మీడియా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తో పాటు నేషనల్ కౌన్సిల్ మెంబర్ దుద్దుకూరు రామారావు, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా నాయకులు జునమాల రమేష్, రాజేష్ , బాపట్ల మురళి, తదితరులు పాల్గొన్నారు

దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు బంగారు వెండి ఆభరణాలు రికవరీ నిందితులు రిమాండ్‌కు తరలింపు

సీఐ నాగభూషణరావు

వనపర్తి మార్చ్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) గోపాలపేట మండల కేంద్రంలో గత నెల 18 తేదీన భారత మా ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నల్లవోతుల లింగయ్య రేవల్లి మండలం శారేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు సిఐ నాగభూషణరావు ఎస్సై హరి ప్రసాదులు తెలిపారు వివరాలు ఇలా వున్నాయి శనివారం ఉదయం గోపాలపేట బస్టాండ్ దగ్గర అనుమాన స్పందనంగా ఒక వ్యక్తి తిరుగుతుండగా కానిస్టేబుల్ వంశీ అంజిలు అనుమానం వచ్చి అతని పట్టుకొని చెక్ చేయగా సంచిలో వడ్డాణము కాళ్ళ కడియాలు గొలుసులు బంగారం దొరికింది వెంటనే అతనిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి సీఐ నాగభూషణరావు అతనిని విచారించగా తన చేసిన నేరని ఒప్పుకుంటూ మండల పరిధిలోని చాకలి పల్లి గ్రామంలో రథసప్తమి పండుగ రోజు తాళం వేసిన ఇంటికి తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న బంగారం వెండి వస్తువులను తీసుకెళ్లామని ఈ వస్తువులన్నీ బిజినపల్లి గ్రామస్తులైన సద్దకుడు యుగేందర్ బంగారు వాటిని ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నట్లు చోరీకి పాల్పడిన లింగస్వామి తెలిపినట్లు సిఐ తెలిపారు లింగస్వామి నుండి 100 తులాల వెండి 30 తులాల వడ్డానం 50 తులాల కాళ్ళ కడియాలు 15 తులాల కాళ్ళ గొలుసులు బంగారు ఉంగరం తాకట్టు పెట్టిన మూడు తులాల నాను 2.8 గ్రాముల నల్లపూసల దండ 2.7 గ్రాముల పగడాల దండ 5 గ్రాముల ఉంగరం రికవరీ చేసినట్లు తెలిపారు కేసు చేదించడంలో సహకరించిన ఎస్సై హరిప్రసాద్ వంశీ రాజేష్ అంజి మధుకర లాను లను సీఐ అభినందించారు

మానసిక వైద్యుడు డా.రవి వర్మ కి ప్రపంచ స్థాయి గౌరవం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 23 2024 (వాయిస్ టుడే) : ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా మైండ్ మ్యాటర్స్ మంచిర్యాల న్యూరో సైకియాట్రీ సెంటర్ అద్వర్యం లో "స్కాన్ ఫర్ స్లీప్" అనే కార్యక్రమం మంచిర్యాల్ కి దగ్గర లోని గాంధారి మైసమ్మ ఏరియా లో గత ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన శిబిరం లో ప్రత్యేకంగా క్యు ఆర్ కోడ్ (QR code) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలందరు పెద్ద సంఖ్యలో ఆ క్యు ఆర్ కోడ్ ని స్కాన్ చేయడం వల్ల ఆహ్లాదకరమైన నిద్ర కు కావాల్సిన సూచనలు ఉన్న సమాచారాన్ని పొందారు. ఇలా కొత్తగా డిజిటల్ విధానాలతో క్యు ఆర్ కోడ్ (QR code) శిబిరంలో ప్రత్యేక ఆకర్షణగా ఉందని ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే ఈ కార్యక్రమం వరల్డ్ స్లీప్ సొసైటీ ద్వారా గుర్తించబడింది వారి వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడింది. మంచిర్యాలలో నిర్వహించిన స్థానిక అవగాహనా కార్యక్రమానికి ప్రపంచ స్థాయి వేదిక లో గుర్తింపు రావడం చాల ఆనందంగా ఉందని మైండ్ మ్యాటర్స్ మానసిక వైద్యులు డా.రవి వర్మ తెలిపారు.

సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు

రామకృష్ణాపూర్ మార్చి 23 (వాయిస్ టుడే) మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు శనివారం భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్, సుక్ దేవ్,రాజ్ గురు లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలేనిది అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బిజెపి ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సామ్రాజ్యవాదుల కంటే భయంకరమైనటువంటి మతోన్మాదాన్ని ఈ దేశంలో ప్రేరేపిస్తూ దేశంలో మత చిచ్చు రేపుతున్న మతోన్మాదుల ఆలోచన విధానాలను వారి వల్ల ఈ దేశానికి జరిగేటువంటి నష్టాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, నక్క వెంకటేశ్వర్లు, వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, నాయకులు ఎగుడ మొండి ఈరవేనీ రవి,మాదాసు శంకర్, జంగంపల్లి సత్యనారాయణ, శటగోపం కిష్టయ్య, గోవిందుల రమేష్, బోయ పోతుల కొమురయ్య, మారపల్లి రవి, కొండేటి లక్ష్మణరావు, తోకల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బూత్ ఏజెంట్ల పాత్ర కీలకం

రాహుల్, హర్షవర్ధన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం

మఖ్తల్ మార్చి 23 వాయిస్ టుడే ప్రతినిధిబీ మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ. రవికుమార్ అధ్యక్షతన బీఎల్ ఏ (బూత్ లెవెల్ ఏజెంట్)ల సమావేశం నిర్వహించారు . రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బూత్ లెవెల్ లో చేపట్టాల్సిన విధివిధానాలపై సమగ్రంగా శిక్షణ కార్యక్రమము నిర్వహించారు, ఇట్టి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రాహుల్, శిక్షకులు హర్షవర్ధన్ కీలక సూచనలు అందించారు. ఇట్టి శిక్షణ సమావేశంలో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 23 బూతులకు సంబంధించి బీఎల్ ఏలు పాల్గొన్నారు. బూత్ లలో మెజారిటీ సాధించడంలో ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం అని, ఓటర్లందరినీ సమన్వయం చేసుకుని, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న కార్యక్రమాల గురించి వివరించి, చేయి గుర్తుకు ఓటేసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో బోయ వెంకటేష్, గుంతలి రవికుమార్ , కల్లూరి గోవర్ధన్ , వెంకట్ రాములు, మిస్కిన్ నాగరాజు, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, అసముద్దీన్, మహమ్మద్ రఫ్, బోయ నరసింహ, ఈసరి రమేష్, రత్నకుమార్, దాసరి నరసింహ, గార్లపల్లి అశోక్, బహదూర్, వడ్డే బాలరాజ్ , రంజాన్ , వాకిటి భాస్కర్, నరేష్ , ప్రవీణ్, బాలస్వామి ,శ్రీరామ్ ,నరసింహ, శ్రీనివాసులు ,వెంకటేష్, పి.రవి ,లక్ష్మన్న ,రాములు, . తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేపట్టిన డిఆర్ డి ఓ కిషన్

మందమర్రి మార్చి 23 (వాయిస్ టుడే) మందమర్రి పరిధిలోని పులిమడుగు గ్రామపంచాయతీ లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం మంచిర్యాల డి ఆర్ డి ఓ ఎస్. కిషన్ పులిమడుగు లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న నీటి కుంట పనులను శనివారం తనిఖీ చేశారు. కూలీలకు తమ సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు లేని వారు సంబంధిత గ్రామ బి ఎల్ ఓ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం బొక్కలగుట్ట గ్రామపంచాయతీ లోని నర్సరీని సందర్శించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, నోడల్ అధికారి సదానందం, ఏపీవో ఎండి రజియా, ఈ.సీ రఘు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తిరుమల్ గౌడ్, టి ఏ ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

పాలమూరులో కనుమరుగవుతున్న బి ఆర్ఎస్, బిజెపి

కాంగ్రెస్ గెలుపు ఖాయం: టీపీసీసీ కోఆర్డినేటర్ ధార భాస్కర్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 23: మెహబూబ్ నగర్ గత పది సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీలు బిజెపి బిఆర్ఎస్ పార్టీలు కులం , మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషం నిప్పి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నవి అలాంటి పార్టీలను ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రజలు సమాధి చేస్తారు. అదే విదంగా ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ కాంగ్రెస్ పార్టీ అకౌంట్స్ ని ఫ్రిజ్ చేసిన మోడీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు ఫ్రిజ్ చేస్తారు. తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం మొట్టమొదట దళితులను మోసం చేసింది. ఏకంగా డా. బిఆర్ అంబెద్కర్. రాసిన రాజ్యాంగాన్నే మారుస్తాం అంటూ బీజేపీ పార్టీ కి సపోర్ట్ చేస్తూ ముఖ్యమంత్రి హోదాలో దళితులకు రాజ్యాంగాని ఏం సంబంధం అంటూ యావత్ దళిత సమాజాన్ని కించపరిచారు. కెసిఆర్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా భూ కబ్జాదారులను, అవినీతిపరులను, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ పేద ప్రజలకు తీరాని అన్యాయానికి గురిచేసారు. ఇలాంటి బి ఆర్ ఎస్ , బిజెపి ఒక్కటే అని గుర్తించిన తెలంగాణ ప్రజలు ఇటీవల 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలను తగిన బుద్ధి చెప్పారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైనా డా. మల్లురవి, డా. వంశీచంద్ రెడ్డి గెలిపించి పాలమూరు బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలను ప్రజలు సమాధి చేస్తారు.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

వనపర్తి మార్చ్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసేది ఉంటే ఈ నెల 31వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తాగునీటి సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు అంటించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని పలు మండలాల్లో లేబర్ టర్నౌట్ (కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏపీవోలు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచే విధంగా పని చేయాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 7:30 గంటల కల్లా కూలీలు పనికి వచ్చి 11:30 గంటల కల్లా ముగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యలు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై విస్తరణ ఉపన్యాసం

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహణ
- బెస్ట్ ప్రాక్టీస్ లో భాగంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ప్రతీ వారాంతంలో ఒక ప్రత్యేక అంశంపై ప్రత్యేక బోధన

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి (వాయిస్ టుడే) : ప్రతినిధి మార్చి 23 : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం "భారత రాజ్యాంగం"పై ప్రత్యేక విస్తరణ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కళాశాల చేపడుతున్న వినూత్న, విభిన్న కార్యక్రమాలలో భాగంగా బ్రెస్ట్ ప్రాక్టీస్ కింద ప్రత్యేక అంశాలపై అన్ని గ్రూపుల విద్యార్థులకు ఒకేసారి బోధన చేపట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులు జి మోహన్ రిసోర్స్ పర్సన్ గా భారత రాజ్యాంగంపై విద్యార్థులకు, అధ్యాపకులకు విస్తరణ ఉపన్యాసం ఇచ్చారు.

రాజ్యాంగంపై అవగాహన భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఏయే దేశాల నుంచి స్వీకరించబడ్డాయి, భారత పౌరులకు ఎలాంటి హక్కులు విధులు ఉన్నాయి, ఏ చట్టాలు ఏం చెబుతున్నాయి అనే కోణాల్లో రిసోర్స్ పర్సన్ జి మోహన్ విద్యార్థులకు వివరించారు. ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో అందరూ తమ తమ హక్కులు పొందాలంటే భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అలేఖ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా అలేఖ్యకు న్యాయం చేస్తాం...

పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

వాయిస్ టుడే ప్రతినిధి ఖానాపూర్ మార్చి 23 ఖానాపూర్ : అలేఖ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని అంబేద్కర్ నగర్ కాలనికి స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలసి వెళ్లారు. అలేఖ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా అలేఖ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ... ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. నిందితులకు కఠినంగా శిక్షపడే విదంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రేపు హోలీ పండుగ జరుపుకోవాలి

ముక్తల్ మార్చ్ 23 వాయిస్ టుడే ప్రతినిధి: హోలీ పండుగను 25వ తేదీ సోమవారం జరుపుకోవాలని పీహెచ్ పీ జిల్లా సహయ కార్యదర్శి భీం రెడ్డి సూచించారు. స్థానిక మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హోలీ పండుగను వేద పండితుల సూచన ప్రకారం ఆదివారం రోజు రాత్రి 11 గంటలలోపు కామ దహనం నిర్వహించుకుని మరుసటి రోజు తేదీ: 25-03-2024 సోమవారం రోజు హోలీ పండుగ ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు . రసాయనాలతో కూడిన రంగులతో కాకుండా సాధారణమైన రంగులతో హోలీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, బజరంగ్ దళ్ జిల్లా సహా ప్రముఖ్ వాకిటి రమేష్, ప్రఖండ ప్రముఖ్ పసుపుల భీమేష్, ప్రఖండ సహా ప్రముఖ్ రాహుల్, పట్టణ సహప్రముఖ్ రామాంజనేయులు, బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.